www.mb9news.in R.NO : TS-11-0011054

# మన భద్రాద్రి న్యూస్

మన అక్షరం ....... ప్రజల ఆయుధం

డిజిటల్ తెలుగు దినపత్రిక

మంగళవారం 01, జులై 2025



# మండలంలో రెచ్చిపోతున్న ఇసుక, మట్టి మాఫియా...!

- రాత్రి లేదు పగలు లేదు
- ఇందిరమ్మ ఇళ్ల కోసమని తోలకలు
- నిద్రావస్థలో మండల అధికారులు
- సిమెంటు, ఇనుము రేట్లు తగ్గించాలి

పే: 2



**చంద్రుగొండ, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30**

మండలంలో ఇసుక, మట్టి మాఫియా మూడు పూవులు, ఆరు కాయలుగా నడుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేరు చెప్పుకొని చాలామంది మట్టి, ఇసుక మాఫియాకు తెరలేపుతున్నారు. మండలంలో అంతా మా ఇష్టం అన్నట్టుగా ఉంది వాళ్ళ తీరు. రాత్రి, పగలు అని తేడా లేకుండా విచ్చలవిడిగా తొలకాలు నిర్వహిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో కొంతమంది పోస్టు పెట్టినా కూడా పెట్టిన పోస్ట్ కి స్పందన లేకుండా అధికారులు ఉండడంతో అధికారులకు కూడా ముడుపులు ముట్టినాయంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. కొన్ని గ్రామాలలో రాత్రివేళ నిద్ర పట్టకుండా తొలకాలు నిర్వహిస్తున్నారంటూ గగ్గోలు పెట్టినా కూడా ఏ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు కూడా పెద్దల అండదండలు ఉండడం వలన వారు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అంటూ గ్రామస్తులు చెవులు కోరుకుంటున్నారు.

# సింగరేణి జిఎంకు సమ్మె నోటీస్ ఇచ్చిన జేఏసీ




ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30

ఇల్లందు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు జిఎం వీసం కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహకార దర్శి ఎస్ఐ నబి, సిఐటియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఐ ఎఫ్ టు యు జిల్లా కార్యదర్శి భానోత్ రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని ఎనిమిది గంటల పని అమలు చేయాలని సమ్మె హక్కును కాపాడాలని, కార్మికులు జులై 9 వ తారీకు నాడు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో
సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొన్నారు.

# మండలంలో రెచ్చిపోతున్న ఇసుక, మట్టి మాఫియా..!



## మిగతా ....

ఇంత జరుగుతున్నా కూడా రెవెన్యూ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని గ్రామాలలో పెద్ద ఎత్తున చర్చలు నడుస్తున్నాయి. ఇసుక సుమారు 5000 నుంచి 6000 తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిని వెయ్యి రూపాయల నుంచి 1200 వరకు తీసుకుంటూ లాభాలు గడిస్తున్నారు. గ్రామాలలో మట్టి, ఇసుక బంగారంతో సమానమైంది. ఇందిరమ్మ ఇల్లు పేరుకే ఇచ్చినా కూడా ఇసుక, మట్టితో డబ్బులు మొత్తం వాటికే ఖర్చవుతున్నాయని మళ్లీ అప్పుల పాలు అవుతామేమోనన్న భయంతో నిద్ర కూడా పట్టడం లేదని గ్రామస్తులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఉచిత ఇసుకని మొదట్లో చెప్పినప్పుడు ఎంతో సంతోషంగా ఉందని ఇప్పుడు ఇసుక 6000 అనే సరికే భారంగా ఉంటుందని తెలిపారు. సిమెంట్ కూడా రేట్లు భారీగా పెరగడంతో ఇసుక, మట్టి మాఫియా వాళ్ళు కూడా అడ్డగోలుగా డబ్బులు వసూలు చేయడంపై ఇందిరమ్మ లబ్ధిదారులు లబోదిబోమంటూ నానా అవస్థలు పడుతూ మధ్యలోనే ఇల్లు ఆగిపోతుందని భయంతో నిద్ర కూడా పోవడం లేదు అని కొంతమంది తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇలాంటి ఇసుక, మట్టి మాఫియా అరికట్టకపోతే ఇందిరమ్మ ఇల్లు మధ్యలోనే ఆగిపోయే అవకాశాలు ఉన్నాయని గ్రామ పెద్దలు విన్నవిస్తున్నారు. సిమెంట్, ఇనుము రేట్లు కూడా ఎవరికి తోచినంత వాళ్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. సిమెంటు, ఇనుము రేట్లును కూడా తగ్గించాలంటూ ఇందిరమ్మ లబ్ధిదారులు వేడుకుంటున్నారు. ఇసుక మట్టి మాఫియా వాళ్లపై చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇళ్ళను దోపిడీకి గురి అవ్వకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ ఛలో పూసుగూడెం కార్యక్రమంలో ఉద్రిక్తత



ఇల్లందు, మనభద్రాద్రి న్యూస్, జూన్ 30

జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ ల అరెస్ట్. సీతారామ ప్రాజెక్టు సాగు నీళ్ళను కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించాలనే డిమాండ్ తో బీఆర్ఎస్ కొత్త గూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో తలపెట్టిన ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీస్లు. నాయకులు కార్యకర్తలతో పెద్ద ఎత్తున బయల్దేరిన రైతులు. కీలకమైన నాయకులు మార్గమధ్యం లోనే అదుపులోకి తీసుకొని పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# తిరుపతి వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం దంపతులు

టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30

తిరుమల తిరుపతి దేవస్థానం నందు తలనీలాలు సమర్పించి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య బిలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదం జరిగితే గాని స్పందించరా..?



ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం స్థానిక రైల్వే బ్రిడ్జి, కొత్త బస్ స్టాండ్ వెళ్ళే దారిలో పైపు లైన్ లీకేజీ ఏర్పడటంతో మిషన్ భగీరథ అధికారులు పైపులతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒక కుటుంబం అందులోని గర్భిణీ మహిళ రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి బండరాయిని గమనించక కింద పడి ఆసుపత్రి పాలవ్వడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.



# నేడు మంత్రి పొంగులేటి పాలేరు నియోజకవర్గ పర్యటన వాయిదా

ఖమ్మం, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 30



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రేపటి పాలేరు నియోజకవర్గ పర్యటన వాయిదా వేయడం జరిగింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని పారిశ్రామిక వాడలో పేలుడు ఘటనాస్థలిని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పరిశీలించేందుకు మంగళవారం ఉదయం (నేడు) వెళ్లాల్సి ఉన్నందున ఈ పర్యటనను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి పర్యటన వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించాలని కోరారు.

# దశదినకర్మ పాల్గొన్న బీఆర్ఎస్ నాయకురాలు

చంద్రుగొండ, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30

చంద్రుగొండ మండలం గానుపాడు గ్రామంలోని మాజీ సొసైటీ చైర్మన్ చెవుల ఆదయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం గానుగాపాడు గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు వేగ్గల పూజ పాల్గొని చెవుల ఆదయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగొండ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు ,జిల్లా యువజన విభాగం నాయకులు శ్రావణ్ కుమార్, కళ్లెం వెంకటేశ్వర్లు బాబురావు అనిల్ పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసులు అందజేసిన ఐ.ఎఫ్.టి.యు






**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకై జులై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం పర్సనల్ తుకారం కి మరియు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ %ఢ% మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి చిరంజీవి కి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.రాసుద్దిన్, ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ 3వసారి అధికారంలోకి వచ్చిన మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని ప్రధానంగా నలభై నాలుగు లేబర్ కోడ్లను నాలుగు కోడ్లుగా కుదించి కార్మిక వర్గాన్ని అన్యాయం చేస్తుందని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్,తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ%ఢ% మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రామల్ల మోహన్ రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్, ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు,జి.వెంకన్న.కే.బాబు, ఎస్.ప్రేమ్ కుమార్, ఏ. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం కొరకు వినతి పత్రం

## – ఏఎంసి చైర్మెన్ వినతి పట్ల కలెక్టర్ సానుకూల స్పందన



**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30**

ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి నిర్మించ తలపెట్టిన నూతన సబ్ యార్డ్ నిర్మాణం కొరకు రెవిన్యూ భూమి లేకపోవడంతో ఫారెస్ట్ భూమిలో నిర్మించేందుకు అవకాశం కల్పించాలని, కొమరారం గ్రామంలో కొందరు రైతులు పోడు భూములు పట్టా క్లైమ్ నెంబర్ ఉన్నప్పటికి వారి భూములలో అటవి అధికారులు గుంతలు త్రవ్వడంపై విచారణ జరిపి వారి భూములు వారికి ఇప్పించాలని కోరుతూ ఇల్లందు మండలం విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కి వినతి పత్రం అందచేసిన ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కిమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,తిలక్ నగర్ మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్,మండల నాయకులు చెన్నూరి క్రిష్ణ తదితరులు ఉన్నారు.

# కలెక్టరుకు వినతిపత్రం అందించిన 21 పిట్ అఖిలపక్ష నాయకులు

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30**

ఇల్లందు ప్రాంత పర్యటనకు వచ్చిన కలెక్టర్ ను 21 ఫిట్ అఖిలపక్ష నాయకులు కలిశారు. జెకె 5 ఓసీ విస్తరణ అంశంలో నిర్వసితులకు, ఎఫెక్ట్ ఏరియా ప్రజలకు, రైతులకు న్యాయం చేయాలనీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందించిన 21 ఫిట్ అఖిలపక్ష నాయకులు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ జెకె 5 విస్తరణ పేరుతో మొదలుపెట్టుతున్న ఓసిలో తమ ప్రాంతం ఉందని 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి పుట్టిన ఇల్లందులో ఈ ప్రాంతం నుండే బొగ్గునిక్షేపాలను కనుగొన్నారని ఈరోజు జె కే 5 విస్తరణలో భాగంగా తమ ఇల్లులు, పొలాలను కోల్పోతూ నిర్వాసితులుగా మారుతున్నామని సింగరేణి కలెక్టర్ కు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని అలాగే సింగరేణి సంస్థ భవిష్యత్తులో జరగబోయే టెండర్లలో వారికి అవకాశం కల్పించాలని ఇక్కడ స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎఫెక్ట్ ఏరియాలను మౌలిక సదుపాయాలు కల్పించాలని సింగరేణి సంస్థ కు దిశా నిర్దేశం చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని ఇల్లులు పోతున్నాయని వ్యవసాయ భూమి ఎంత పోతుందని వారిని అడిగారు. 250 పైగా ఇల్లులు,వ్యవసాయ భూములు పోతున్నాయి అలాగే దాదాపు 1800 కుటుంబాలు ఎఫెక్ట్ ప్రాంతంలో కలిగి ఉన్నాయని కలెక్టర్ కి కమిటీ నాయకులు తెలిపారు. ఈ అంశాలను పరిశీలించి త్వరలో సింగరేణి అధికారులతో మాట్లాడతా అని కలెక్టర్ కమిటీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేందర్,మాజీ సర్పంచ్ ధనసరి స్రవంతి, వడ్ల శ్రీను, యెట్టి హరికృష్ణ చాందావత్ రమేష్ బాబు,ధనసరి రాజు, భాస్కర్, మంచాల వెంకటేశ్వర్లు, క్లింట్ రొచ్,గుగులోత్ కృష్ణ ,సుల్తానా, మొగిలి, లాలు, నాని, శ్రీనివాస్ స్థానికులు పాల్గొన్నారు.



# ఇల్లందు సబ్ జైలును సందర్శించిన జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30**

సోమవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసినారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పాటించాలని, ఆర్థిక స్తోమత లేని



ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్. చంద్రశేఖర్, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ సాంబ, శాంతి స్వరూప్, టి నవీన్, లీగల్ ఎయిడ్ న్యాయవాద, కీర్తి కార్తీక్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదు

## –సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

**టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, జూన్ 30**

టేకులపల్లి మండల సిపిఐ పార్టీ 13 వ మహాసభ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. ప్రజలు బూర్జువా పార్టీల పట్ల విముఖత చూపుతూ కమ్యూనిజం వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలే ఏజెండగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జములయ్య, కొత్తగూడెం పట్టణ నాయకులు రమేష్, సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్, మండల నాయకులు అయిత శ్రీరాములు, ఎజు భాస్కర్, గూగులోత్ శ్రీను, కిర్లపూడి సుందర్ పాల్, ఐల నాగార్జున చారి, దేగల రమేష్, గూగులోత్ సోనీ, రాయల ఇందిరా, వీరన్న, జోగ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

